క్లుప్తంగా

సీఎం రేవంత్‌ను కలిసిన నాయకులు



మద్దూరు: సీఎం రేవంత్‌రెడ్డిని గురువారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కొత్తపల్లి ఎంపీటీసీ భర్త చెన్నప్ప, మండల కాంగ్రెస్ నాయకులు వెంకట్, శ్రీనివాస్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. నూతనంగా కొత్తపల్లి మండలం ఏర్పడడంతో మండలానికి కావాల్సిన భవనాలు, ఇతర సిబ్బందిని ఏర్పాటు చేయాలని సీఎంను కోరినట్లు వారు తెలిపారు.

లబ్ధిదారులకు ఇళ్లు నిర్మించి ఇస్తాం



నారాయణపేట: చిట్టెం నర్సిరెడ్డి కాలనీ లబ్ధిదారులకు కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ఇండ్లు నిర్మించి ఇస్తామని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కుంభం శివకుమార్‌రెడ్డి లబ్ధిదారులకు భరోసానిచ్చారు. గురువారం సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా పార్టీ కార్యదర్శి బి.రాము లబ్ధిదారులతో కలిసి జిల్లా కేంద్రంలోని వల్లంపల్లి శివారులో 48 సర్వే నంబర్‌లో 508 మందికి ఇండ్ల స్థలాలను గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్ల స్థలాల పట్టాలిచ్చినట్లు వివరించారు. ఇందుకు స్పందించిన కేఎస్‌ఆర్ లబ్ధిదారులకు ఇళ్లకు కేటాయించిన స్థలాలు మీకే ఉంటాయని ఇల్లు కట్టుకోవడానికి రూ. 5 లక్షలు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. కేఎస్‌ఆర్‌ను కలిసినవారిలో సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా డివిజన్ కార్యదర్శి కాశీనాథ్, జిల్లా నాయకులు యాదగిరి, మండల కార్యదర్శి నరసింహా, టౌన్ కార్యదర్శి కెంచె నారాయణ, ప్రశాంత్, నారాయణ, రాములు ఉన్నారు.

కొనసాగుతున్న ప్రభుత్వ భూముల గుర్తింపు

కోస్గి: ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూముల గుర్తింపు పనులను చేపట్టారు. పలు అభివృద్ధి పనుల నిమిత్తం అవసరమైన ప్రభుత్వ భూములను గుర్తించాలని రాష్ట్ర అధికారులు సూచించిన నేపథ్యంలో గురువారం తహసీల్దార్ శ్రీనివాసులు, సర్వే జిల్లా ఇన్‌స్పెక్టర్ మూసా, సర్వేయర్ అరుణ, శ్రీహరి రెవెన్యూ సిబ్బందితో కలిసి మీర్జాపూర్‌లో ప్రభుత్వ భూముల సర్వే నిర్వహించారు. గ్రామంలో 156 సర్వే నంబర్‌లో మొత్తం 2.23 ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించినట్లు తహసీల్దార్ తెలిపారు. గుర్తించిన భూముల వివరాలను ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు.

తహసీల్దార్ కార్యాలయ మరమ్మతులు పూర్తి

మరికల్: కలెక్టర్ నిధులతో మండల తహసీల్దార్ కార్యాలయ మరమ్మతులను పూర్తి చేశారు. గత కొన్నాళ్ల నుంచి అసౌకర్యాల మధ్యన విధుల నిర్వహణ సాగింది. ఎట్టకేలకు కలెక్టర్ నిధులు మంజూరు చేయడంతో అదనంగా మరో గదితోపాటు మరుగుదొడ్ల, ప్రహరీ మరమ్మతులు చేయించడమే కాకుండా భవనానికి రంగులు వేయడంతో కొత్తకళ వచ్చింది. గణతంత్ర్య దినోత్సవం రోజు కార్యాలయ పూజ నిర్వహించి ప్రారంభిస్తామని తహసీల్దార్ సునిత తెలిపారు.

న్యాయవాదికి సన్మానం



ధన్వాడ: మండలంలోని కొండాపూర్‌లో పేదల కోసం అందజేసిన ఇళ్ల స్థలాలపై పోరాటం చేసిన 12 మందిపై పెట్టిన కేసులు ఎత్తివేస్తు జడ్జీ తీర్పు ఇవ్వడంతో సంతోషం వ్యక్తం చేస్తూ గురువారం న్యాయవాది రఘువీర్ యాదవ్‌ను గ్రామస్తులు సన్మానించారు. ఎనిమిది సంవత్సరాలుగా కేసుపై పోరాటం చేస్తున్నామని న్యాయవాది రఘువీర్‌యదవ్ సహకారంతో కేసు గెలిచామన్నారు. మద్దతు తెలిపిన గ్రామస్తులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో అంజియాదవ్, వెంకటయ్య, అంజి, జైపాల్, కొండయ్య, రాఘవేందర్, పెంటప్ప, రామకృష్ణ, రఘు ఉన్నారు.

ఆకట్టుకున్న విద్యార్థుల సైన్స్ ముగ్గులు

కోస్గి: మండల పరిధిలోని ముశ్రీఫా జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులు వేసిన సైన్స్‌ముగ్గులు ఎంతగానో ఆకట్టుకున్నాయి. గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విద్యార్థులు మానవ శరీరంలోని గుండె, ఊపిరితిత్తులు, మూత్ర పిండాలు, పలు సైన్స్ సంబంధిత అంశాలను ముగ్గుల రూపంలో వేసి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయుడు మల్లేశంతోపాటు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



ఘనంగా ఓటరు దినోత్సవం



మక్తల్‌లో అంబేద్కర్ చౌరస్తాలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

మక్తల్: 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కుకు నమోదు చేయించుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ పుష్పలత అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం పట్టణంలోని భారీ నిర్వహించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయడం కోసం అందరం కలిసికట్టుగా శ్రమిద్దామని ఆయన ప్రతిజ్ఞ చేయించారు. ఎస్ఐ పర్వతాలు, జీహెచ్ఎం అనిల్‌గౌడ్, పీఈటీ పరంజ్యోతి, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు అంబాదాస్‌రావు, పృధ్విరాజ్ పాల్గొన్నారు.

మరికల్: ప్రతి ఒక్కరూ తమ ఓటరుగా నమోదు చేయించుకోవాలని తహసీల్దార్ సూచించారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో గురువారం అధికారులు విద్యార్థులతో కలిసి మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా చౌరస్తాలో విద్యార్థులతో మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ మేరకు.. ఓటరు గుర్తింపు విశిష్టతపై ఆయన సూచనలు చేసి భారత దేశ రాజ్యాంగానికి లోబడి ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయడం కోసం అందరం కలిసికట్టుగా శ్రమిద్దామని ఆయన ప్రతిజ్ఞ చేయించారు. ఎంపీడీఓ శ్రీనివాస్, ఆర్ఐలు శ్రీశైలం, సుధాకర్‌రెడ్డి, గోపాల్‌రావు, యువక మండలి అధ్యక్షుడు రవికిరణ్, ఉపసర్పంచ్ శివకుమార్, రాజేష్ పాల్గొన్నారు.

మాగనూర్: ఓటు హక్కు పొందడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తహసీల్దార్ సతీష్‌కుమార్ అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురష్కరించుకుని గురువారం మండలంలోని అధికారులు ప్రజలతో కలిసి మానవహారం నిర్వహించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ.. ఓటు హక్కు మన జన్మ హక్కు అని భావించాలని 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదే విధంగా హైస్కూల్‌లో విద్యార్థులకు రంగోళి పోటీలు నిర్వహించి, ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. సర్పంచ్ రాజు, జెడ్పీటీసీ వెంకటయ్య, వైస్‌ఎంపీపీ తిప్పయ్య, ఎంపీడీఓ శశికళ, ఎస్ఐ మల్లేష్, డీటీ అమీర్, ఆర్ఐ శ్రీశైలం, ఎంపీఓ జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ధన్వాడ: జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురష్కరించుకుని గురువారం మండ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు.. విద్యార్థులు ఓటుహక్కుపై వేసిన ముగ్గులను తహసీల్దార్ సింధూజ పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిని ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కోసం దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అబ్దుల్‌ముజీబ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మద్దూరు: మండల కేంద్రంలోని ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు గురువారం ర్యాలీ నిర్వహించారు. ఓటుహక్కు యొక్క ప్రధాన్యత వివరిస్తూ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. మండలంలోని పాతబస్టాండ్ చౌరస్తాలో తహసీల్దార్ జయరాములు ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. అలాగే కొత్తపల్లిలో తహసీల్దార్ అనిల్‌కుమార్ సీనియర్ సిటిజన్లకు సన్మానం చేశారు. ఆర్ఐలు శ్రీనివాస్‌గౌడ్, అమరేందర్, నర్సింహులు, శ్రీకాంత్, ఉపాధ్యాయులు నర్సింహారెడ్డి, సుభాష్ పాల్గొన్నారు.

దామరగిద్ద: ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటుహక్కు వజ్రాయుధమని తహసీల్దార్ నాగజ్యోతి, హెచ్ఎం జ్యోతి అన్నారు. గురువారం మండలంలోని ప్రధాన వీధుల గుండా స్థానిక జెడ్పీఉన్నత పాఠశాల విద్యార్థులచే అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈమేరకు వారు మాట్లాడుతూ.. నిజాయితీగా ఓటు వేయడం ద్వారానే నిజమైన ప్రజా పాలకులను ఎన్నుకునే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో టీడీ కాశప్ప, ఆర్ఐ, బాల్‌రాజ్, సీనియర్ అసిస్టెంట్, రాములు, కళాశాల అధ్యాపకులు, రాంరెడ్డి, ఉపాధ్యాయులు శంభులింగం, తిరుపతయ్య, జూనియర్ అసిస్టెంట్ ఆంజనేయులు, శ్రీదేవి లక్ష్మి పాల్గొన్నారు.

కోస్గి: 18ఏళ్లు నిండిన వారందరు ఓటరుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని తహసీల్దార్ శ్రీనివాసులు అన్నారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం నుంచి శివాజీ చౌరస్తా వరకు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం శివాజీ చౌరస్తాలో విద్యార్థులు, అధికారులు మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఎంపీడీఓ కాశప్పతో పాటు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కృష్ణా: జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురష్కరించుకుని గురువారం మండ కేంద్రంలోని రెవెన్యూ సిబ్బంది, ఉపాధాయులు, స్థానిక నాయకులు గ్రామ పురవీధుల గుండా భారీర్యాలీ నిర్వహించారు. ఈ మేరకు.. తహసీల్దార్ దయాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయడం కోసం అందరం కలిసికట్టుగా శ్రమిద్దామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డీటీ మదన్‌మోహన్‌రెడ్డి, ఆర్ఐ అమర్‌నాథ్‌రెడ్డి, ఉపాధ్యాయులు నాగరాజ్, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నర్వ: ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని ఆయా గ్రామాల్లో అవగాహన ర్యాలీలతో చైతన్యం వెల్లివిరిసింది. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులతో పాటు మండల అధికారులు, ప్రజలు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన ర్యాలీలో తహసీల్దార్ మల్లారెడ్డి, ఎస్ఐ కురుమయ్య, జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం రాజేష్‌లు పాల్గొన్నారు. ఈ మేరకు.. తహసీల్దార్ విద్యార్థులు, ప్రజలు, అధికారులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఆయా శాఖల ఉద్యోగులతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.



మరికల్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు



మాగనూర్‌లో..



ధన్వాదలో..

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న పంచాయతీ కార్మికులు

మద్దూరు: గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించాలని పంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ అనుబంధం) జిల్లా అధ్యక్షుడు నర్సింహులు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని అతిథిగృహం వద్ద ఈ నెల 28న వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించే రాష్ట్ర ప్రథమ మహాసభల పోస్టర్లను వర్కర్లతో కలిసి ఆవిష్కరించారు. ఈ మేరకు.. ఆయన మాట్లాడుతూ.. పంచాయతీ కార్మికులను వెంటనే రెగ్యూలర్ చేస్తూ ఉద్యోగభద్రత కల్పించాలన్నారు. జీఓ 50రద్దు చేయడంతోపాటు వీరికి వెంటనే పీఎఫ్, ఈఎస్ఐ, తదితర చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికుల మండలాధ్యక్షుడు అంజి, కార్మికులు రాందాస్, భీములు, వెంకటేష్, మహిపాల్, ఎల్లప్ప, శ్రీకాంత్, రాములమ్మ, కన్కమ్మ, బసమ్మ తదితరులు పాల్గొన్నారు.

దాడులు చేస్తే సహించం

మక్తల్: జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన వందఎకరాల భూమిని ప్రభుత్వం నూతన హైకోర్టు నిర్మాణానికి కేటాయించడం సరికాదని ఏబీవీపీ నగర కార్యదర్శి వంశీ అన్నారు. గురువారం పట్టణంలోని ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. వ్యవసాయ విద్యార్థులు ఉద్యమానికి మద్దతుగా వెళ్లిన విద్యార్థినీ ఝాన్సీపై దాడి చేయడం సరికాదన్నారు. వినయ్, శరణ్, నిఖిల్, అంజి, సందీప్, మల్లేష్ ఉన్నారు.

మఠానికి మైక్‌సెట్ వితరణ



తిమ్మప్పను సన్మానిస్తున్న గ్రామ యువకులు

మాగనూర్: మండల పరిధిలోని తళంకేరిలోని శ్రీదత్తపీఠం మఠానికి మైక్‌సెట్‌ను జైహనుమాన్ లిమిటెడ్ డైరెక్టర్ బీటీఎం తిమ్మప్ప గురువారం వితరణ చేశారు. ఈ సందర్భంగా రవి గురు స్వామిజీ మాట్లాడుతూ.. సమాజానికి మంచి చేయాలనే గొప్ప ఆలోచనతో సేవ కార్యక్రమం చేపట్టిన తిమ్మప్పకు మఠం తరఫున ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. అనంతరం తిమ్మప్పకు గ్రామస్తులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో తళంకేరి గ్రామ యువకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ధర ఉన్నా.. దిగుబడి లేదాయే..!

- కంది దిగుబడులు లేక రైతుల పరేషాన్
- మార్కెట్‌లో క్వింటాల్ కందికి రూ. 6200
- ఏర్పాటుకాని కొనుగోలు కేంద్రాలు

గడిచిన తొమ్మిదేళ్లలో కంది ధరలు

ఏడాది	క్వింటాల్ ధర
2015	12000
2016	5200
2017	4200
2018	4500
2019	5400
2020	5800
2021	6200
2022	7,500
2023	10,500



కందిని తూర్పుర పడుతున్న రైతులు (ఫైల్)

మరికల్: కంది పంటలసాగు తగ్గడంతో మార్కెట్‌లో ఈ పంటకు ధర పైపైకి ఎగబాగుతుంది. అధిక శాతం రైతులు వానకాలంలో పత్తి పంట వైపు మొగ్గు చూపడంతో కంది సాగుపై రైతులు ఆశక్తి చూపకపోవడంతో ఈ ఏడాది కందికి డిమాండ్ పెరిగింది. మండలంలో 2022లో 4560 ఎకరాలో కంది పంటను సాగుచేస్తే 2023లో మాత్రం 2345 ఎకరాలో మాత్రమే సాగు చేశారు. దీనికి తోడు వర్షాలు కురవకపోవడంతో దిగుబడి సగానికి పైగా తగ్గిపోయింది. నీటిసౌకర్యం ఉన్న రైతులు మాత్రమే పంటకు నీరుపట్టడంతో వారికి ఎకరాకు 6నుంచి 8క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. నీటి సౌకర్యం లేని రైతులకు మాత్రం ఎకరాకు కేవలం రెండు క్వింటాళ్లకే పరిమితమైంది. దీంతో మార్కెట్‌లో క్వింటాల్ కందికి రూ. 10 వేల నుంచి 8వేల మధ్యన ఉండటంతో రైతుల్లో ఆనందం ఉన్న దిగుబడి లేకపోవడంతోనే దిగాలు చెందుతున్నారు. ప్రభుత్వం కందికొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడంతో రైతులు మార్కెట్‌కు తరలించి ధ్యానం విక్రయిస్తున్నారు. గత ఏడాది కంటే నారాయణపేట, రాయిచూర్ మార్కెట్‌లో క్వింటాల్ కందికి రూ. 10వేల నుంచి 8,500 వరకు మద్దతు ధర లభించడంతో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు ఎదురు చూడకుండా మార్కెట్‌కు తరలించి అమ్ముకుంటున్నారు. మార్కెట్‌లో రైతులను దళారి వ్యాపారులనుంచి మోసపోకుండా కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

దిగుబడి లేదు



ఎకరాలో కంది పంటను సాగు చేస్తే కేవలం నాలుగు బస్తాల దిగుబడి వచ్చింది. ఎకరాకు రూ. 20వేల చొప్పున పెట్టుబడి ఖర్చు చేశాను. సకాలంలో వర్షాలు లేక దిగుబడి పూర్తిగా తగ్గింది. చివరకు అప్పులు మీద పడ్డాయి. ప్రభుత్వం పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడం కోసం చర్యలు తీసుకుంటే బాగుటుంది.

బాలప్ప, రైతు, కన్మనూర్

కంది సాగుపై సలహాలు సూచనలు లేకనే..



ప్రతి ఏడాది సాగు చేసే కందిసాగుపై వ్యవసాయ అధికారుల నుంచి ఎలాంటి సలహాలు, సూచనలు లేక రైతులు కందిసాగు చేయడం లేదు. సీజన్ ప్రారంభంలోనే కంది సాగుపై అధికారులు అవగాహన కల్పిస్తే సాగు పెరిగే అవకాశం లేదు. లేదంటే పత్తి సాగువైపు చూడాల్సిన పరిస్థితి వస్తుంది.

లక్ష్మన్న, రైతు, మరికల్

అవగాహన కల్పిస్తాం

వచ్చే వానాకాలం సీజన్‌లో కంది సాగును పెంచేలా చర్యలు తీసుకుంటాం. మండలంలో అధిక శాతం రైతులు పత్తిపంట వైపు మొగ్గు చూపుతున్నారని, పత్తి పంటలో కూడా కంది సాగు చేసుకునే అవకాశం ఉంది. ఈ సారి గ్రామాల వారీగా కందిసాగుపై పెంచేలా దృష్టి పెడుతాం.

శివకుమార్, ఏఓ, మరికల్

ర్యాగింగ్‌కు పాల్పడితే చర్యలు తప్పవు



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సీఐ

కోస్గి: కళాశాలలో విద్యార్థులు ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ జనార్ధన్ తెలిపారు. గురువారం పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులకు పోలీసు ఆధ్వర్యంలో బాల్యవివాహాలు, సైబర్ నేరాలు, యాంటి డ్రగ్స్ తదితర వాటిపై అవగాహన కల్పించారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థి దశలలో ఎదైన తప్పు చేస్తే జీవితంలో భారీమూల్యం చెల్లించాల్సి ఉంటుందని తెలియజేశారు. కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాస్, కళాశాల ఉపాన్యాసకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా బనదేశ్వరీదేవి ఉత్సవాలు



ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

ఊట్కూరు: మండలంలోని బనదేశ్వరీదేవి ఆలయంలో గురువారం అమ్మవారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి భక్తులకు అన్నదానం నిర్వహించారు. సాయంత్రం వేళల్లో దీపారాధన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచ్ సూర్యప్రకాశ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ భాస్కర్, నాయకులు నీల్‌రాజ్, హన్మంతు, తోటప్ప తదితరులు పాల్గొన్నారు.

దైవభక్తి అలవర్చుకోవాలి

మాగనూర్: ప్రతి ఒక్కరూ దైవ భక్తి అలవర్చుకోవాలని శివస్వాములు అన్నారు. శివరాత్రిని పురష్కరించుకుని శివభక్తులు ప్రతి సంవత్సరం శివమాలధారణ చేయడం జరుగుతుందని అందులో భాగంగా గురువారం మండలంతోపాటు ఇతర గ్రామాలకు చెందిన 50మందికి పైగా భక్తులు శివ మాలలు వేశారు. 41రోజుల పాటు సాగే మాలధారణతో నిత్యం శివనామస్మరణతో అనునిత్యం కొనసాగుతుందన్నారు.

సమాజంపై బాధ్యతగా మెలగాలి

దామరగిద్ద: విద్యార్థులు చదువుతోపాటు సమాజంపై బాధ్యతగా మెలగాలని ఏఎస్ఐ అరుణ్ అన్నారు. గురువారం మండలంలోని క్యాతన్‌పల్లి ఉన్నత పాఠశాలలో జీహెచ్ఎం బాలాజీ సమక్షంలో విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. హక్కుల బాధ్యతలపై అవగాహన కల్గి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనురాధ, కృష్ణయ్య, పీఈటీ కతలప్ప విద్యార్థులు పాల్గొన్నారు.

బావి పూడ్చివేతపై పోలీసులకు ఫిర్యాదు

ఊట్కూరు: మండలంలోని అయోధ్యనగర్ చౌరస్తాలో పురాతన బావి వద్ద ఉన్న నాగదేవత విగ్రహాలను తొలగించి బావిని పూడ్చివేశారంటూ గురువారం విశ్వహిందూ పరిషత్, బీజేపీ నాయకులు, గ్రామస్తులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన అబ్దుల్ రహెమాన్, షబు అనే వ్యక్తి తన ఇంటి పక్కన బావి వద్ద విగ్రహాలను గుట్టుచప్పుడు కాకుండా తీసేసి బావిని పూడ్చివేశారని ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుచేసిన వారిలో నాయకులు వెంకట నారాయణ, వడ్ల మోనప్ప,రఘువీర్, కృష్ణయ్యగౌడ్, శ్యాంలాల్, అనిల్ ఉన్నారు.



పోలీసులకు ఫిర్యాదు అందిస్తున్న నాయకులు

నేటినుంచి యోగాశిక్షణ తరగతులు ప్రారంభం



యోగా శిక్షణపై సమీక్షలో పాల్గొన్న పట్టణవాసులు

కోస్గి: పట్టణంలోని శుక్రవారం నుంచి 10రోజుల పాటు యోగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుల తెలిపారు. ఈ కార్యక్రమానికి యోగా గురుజీ శివానంద ఆచార్య హాజరుకానున్నారు. ఈ సందర్భంగా యోగా తరగతుల నిర్వహణపై పట్టణంలో గురువారం సమీక్ష నిర్వహించారు. పట్టణంలోని లక్ష్మినర్సింహా గార్డెన్‌లో ప్రతిరోజూ రెండు బ్యాచ్‌లకు యోగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఉదయం 5గంటల 30నిమిషాల నుంచి 7గంటల వరకు మొదటి బ్యాచ్, సాయంత్రం 6గంటల నుంచి 7గంటల 30 నిమిషాల వరకు మరో బ్యాచ్‌కు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

పేదలకు ఉచిత వైద్యపరీక్షలు



మాగనూర్‌లో పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది



మందిపల్లిలో వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

ధన్వాడ: మండలంలోని మందిపల్లిలో గురువారం ఓఎంఎఫ్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్‌ను నిర్వహించారు. పేదకుటుంబాలకు చెందిన జోగిని, దళిత, ఒంటరి మహిళలకు సిజనల్ దీర్ఘకాలిక వ్యాదుల గురించి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తున్నట్లు జిల్లా కో–ఆర్డినేటర్ హాజమ్మ తెలిపారు. రక్తహీనత ఉన్నవారు దాదాపు 150మందికి పరీక్షలు నిర్వహించి మందులు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది, ఆశమ్మ, పద్మ, నర్సింహా, రూపిక, అన్నమ్మ, సుకన్య, రజిని, జ్యోతి, మంగమ్మ, అంజమ్మ, ఉమాదేవి పాల్గొన్నారు.

మాగనూర్: మండల పరిధిలోని వడ్వాట్ పంచాయతీ ఆవరణలో మన్నన్ బ్రదర్స్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ హెల్త్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో గ్రామస్తులు హెచ్ఐవీ, ఎయిడ్స్ వ్యాధులపై గ్రామస్తులకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన కలిగిండాలన్నారు. వ్యాధులను నివారించాలంటే తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అనంతరం గ్రామ సర్పంచ్ నర్సింహులు ఆధ్వర్యంలో గ్రామస్తులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో సత్యనారాయణ, నర్సింహులు, తిమ్మప్ప పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

మాగనూర్: నేడు గణతంత్ర్యదినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసే ప్రతి జెండా వద్ద భారత రత్న బాబాసాహేబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని తప్పకుండా ఉంచాలని అంబేద్కర్ యువజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు స్థానిక తహసీల్దార్ సతీష్‌కుమార్‌కు వినతపత్రం అందజేశారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మహేష్, శంకర్, అర్జున్, వెంకటేష్ పాల్గొన్నారు.